ప్రజాశక్తి

Vol. 2, no. 14

(Jan. 16, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 14

(Jan. 16, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 16—1—47 గురువారం [సంచిక 14

లండన్‌లో 30 వేల్ల కార్మికుల సమ్మె

లండన్, జనవరి 15

ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా జీతాలను పెంచవలసిందని లండన్ రవాణా కార్మికులు కోరారు. ఈ విషయమై తగిన పరిష్కారం కుదరలేదు. 25 వేలమంది రవాణా కార్మికులు వారంరోజులనుండి సమ్మె సాగిస్తున్నారు. ప్రభుత్వం సైనికుల ద్వారా సరకులను మార్కెట్టుకు చేర్చడానికి నిన్న ప్రయత్నించింది. ఈ సమ్మె వ్యతిరేక చర్యను ఖండిస్తూ లండనులోను, మరొక 20 పట్టణాల్లో మరొక 10 వేలమంది ఇతర కార్మికులు సమ్మె ప్రారంభించారు.

కమ్యూనిస్టుపార్టీపై దాడి
బ్రిటిష్ కమ్యూనిస్టు పత్రిక ఖండన

లండన్, జనవరి 1[illegible]

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "డైలీవర్కర్" ఇల[illegible] వ్రాస్తోంది: "పీపుల్స్‌ఏజ్‌పత్రిక కొన్ని మిలిటరీరహస్యాల[illegible] ఉన్న పత్రం ప్రచురించినందుకు పెద్ద ఎత్తున దాడి[illegible] చేశామనడం ఒకసాకు మాత్రమే. భారతదేశంలో మిలిట[illegible] నాయకులు సోవియటుకు వ్యతిరేకంగా ఎత్తుగడలు వేస్[illegible] న్నారు. వీరికి భారతదేశపు అభివృద్ధి నిరోధక శాహూకా[illegible] చేయూతనిస్తున్నారు. పురోగామి శక్తులకు నాయకత్వ[illegible] వహించే కమ్యూనిస్టులయెడ ఇద్దరికీ ద్వేషమే. ఈ మిలిట[illegible] నాయకుల్ని ప్రభుత్వం వెంటనే వెనక్కు పిలవాలి."

8 రాష్ట్రాల్లో ఒకేసారి కమ్యూనిస్టు ఆఫీసులపైదాడులు

అరెస్టులు; సోదాలు; జప్తులు
మిలిటరీరహస్యాలు బయటపెట్టినందుకట!

జనవరి 14

ఈవేళ భారతదేశమంతటా ముఖ్యకేంద్రాలలో పోలీసులు ఒకేసారి కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలమీద, వివిధ ప్రజాసంస్థ కార్యాలయాలమీద పెద్దయెత్తున దాడిచేసి, ఆఫీసురికార్డులు, "పీపుల్స్‌ఏజ్" పత్రిక ప్రతులు, కరపత్రాలు, పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. పార్టీనాయకుల్ని అరెస్టు చేశారు.

6 నెలల క్రితం "పీపుల్స్‌ఏజ్" పత్రిక "ఆపరేషన్ ఎసైలమ్" అనే వ్యాసం ఒకటి ప్రచురించింది. అందులో బ్రిటిష్ మంత్రుల రాజీప్రయత్నము విఫలమైతే దేశంలో జరిగే తిరుగుబాట్లను అణచడంకోసం మిలిటరీ అధికారులు జారీచేసిన రహస్య ఉత్తరువులు ఉన్నాయి. ఆ వ్యాసంయొక్క ప్రతులను స్వాధీనం చేసుకొనేటందుకు, రహస్యసర్వీసు చట్టం ప్రకారం యీ దాడులు జరిగాయని తెలుస్తోంది.

బొంబాయిలో

బొంబాయిలో పోలీసులు యీ క్రింది కార్యాలయాలమీద దాడి చేశారు; భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యాలయం, బొంబాయి పార్టీఆఫీసు, "పీపుల్స్‌ఏజ్" మేనేజరు ఆఫీసు, పీపుల్స్ పబ్లిషింగ్‌హౌసు, న్యూఏజ్ ప్రింటింగ్‌ప్రెస్, అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్: కొందరు నాయకుల యిండ్లు. పై వ్యాసం ఉన్న "పీపుల్స్ ఏజ్" ప్రతులు, కరపత్రాలు మాత్రమే కాకుండా ఆఫీసు రికార్డులు, జాబులు, పుస్తకాలుకూడా ఎన్నో తీసుకుపోయారు. పత్రికయొక్క 'ఎస్సిస్టింగ్ ఎడిటరు' అయిన కామ్రేడ్ జి. అధికారి, సహాయ సంపాదకులైన రమేశ్‌చంద్ర గారినీ అరెస్టుచేసి, తరువాత రు 4000 ల జామీను మీద విడుదల చేశారు. సోదాలు మొత్తం 9½ గంటలు జరిగాయి.

ఢిల్లీలో

ఢిల్లీలో పోలీసులు ఈ క్రింది కార్యాలయాల మీద, ఇండ్లమీద దాడిచేశారు: పార్టీ ఆఫీసు, పార్టీనాయకుల ఇండ్లు, ఢిల్లీ విద్యార్థి ఫెడరేషన్, సెంట్రల్ పి. డబ్లియు. డి వర్కర్సు యూనియన్, ఎలక్ట్రిక్ సప్లయి వర్కర్సు యూనియన్, బి. బి. సి ఐ రైల్వేవర్కర్సు యూనియన్, బట్టలమిల్లు కార్మికసంఘం, మ్యునిసిపలు వర్కర్సు యూనియన్, వర్తకగుమాస్తాల సంఘం. కరపత్రాలు, పుస్తకాలు, రికార్డుల చాలా స్వాధీనం చేసుకున్నారు.

కలకత్తాలో 32 అరెస్టులు

కలకత్తాలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని, రాష్ట్ర రైతుసంఘకార్యాలయాన్ని రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కార్యాలయాన్ని. పార్టీనాయకుల ఇండ్లను పోలీసులు సోదా చేశారు. 32 గురు పార్టీనాయకుల్ని అరెస్టు చేశారు.

వారిలో ముఖ్యులు: విశ్వనాథముఖర్జీ, సుధీన్‌రాయి, అబ్దుల్లారసూల్, గోపాల హల్దార్, నిఖిల్‌చక్రవర్తి, నిత్యానందచౌదరి. రాజ్యాంగనిర్మాణసభలో సభ్యులైన సోమనాథలాహిరి యిల్లుకూడా సోదాచేయబడిన [illegible] ఆఫీసు రికార్డులు లాక్కువెళ్ళారు.

ఇతర ప్రాంతాలలో

లాహోరు, పాట్నా, అలహాబాద్, బెనారస్, కాన్పూరు, లక్నో, కటక్, కరాచీ పట్టణాలలో కూడా ఇదేవిధంగా పోలీసులు సోదాలుజరిపి, ఆఫీసురికార్డులు, పత్రికలు కరపత్రాలు తీసుకుపోయారు.

కామ్రేడ్ జోషీ ఖండన

ఈ దాడులను ఖండిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. సి. జోషీ యిలా ప్రకటిస్తున్నారు:

"ఆపరేషన్ ఎసైలమ్ అనే వ్యాసం 6 నెలల క్రితం ప్రచురించబడింది. అది 'పీపుల్స్ ఏజ్'లోనే కాకుండా, 'ఫ్రీప్రెస్ జర్నల్', 'బొంబాయి క్రానికిల్' పత్రికల్లో కూడా ప్రచురింపబడింది. ఆ వ్యాసంకోసం ఇప్పుడు పార్టీ కార్యాలయాలమీద ఇలా పెద్ద ఎత్తున దాడులు చేయడం, పార్టీ నాయకుల యింటి సోదా చేయడం, ప్రైవేట్ ఉత్తరాలు, అఖిలభారత మహిళాసంఘంయొక్క సభ్యుల లిస్టు మొదలయినవి - వ్యాసంతో ఎట్టి సంబంధమూలేనివి - స్వాధీనం చేసుకోవడం గర్హించవలసిన విషయం."

విక్రమసింగపురంలో పోలీసు కాల్పులు
5గురి మరణం

అంబసముద్రం, జనవరి 13

11 వ తేదీ ఉదయం విక్రమసింగపురంలో టోక్ అనే యూరపియన్ మిల్లు యజమాని బట్టల మిల్లులో నారాయణన్ అనే కార్మికుడు జబ్బుపడి, డాక్టరు రామారావుగారిని (కార్మిక శాఖామంత్రి గిరిగారి అల్లుడు.) సెలవు అడిగాడు. నారాయణన్ విధిలేకపనిచేస్తూంటే చనిపోయాడు. కార్మిక నాయకులు అతని ఫోటో తీసుకోడానికీ, శవాన్ని ఊరేగింపులో తీసుకెళ్ళడానికి అనుమతి కోరారు. 10-30 నుంచి 4 గంటల వరకు సంప్రతింపులు జరిగాయి. కాని, మిల్లు యజమాని నిరాకరించాడు. కొంతసేపటికి పోలీసులు వచ్చి, శవాన్ని స్వాధీనం చేయడానికి వీల్లేదని, బలవంతంగా లాక్కొనబోయారు. ఆ కార్మికుని సోదరుడు శవాన్ని యివ్వలేదు. పోలీసులు కార్మికులపైలాఠీఛార్జి చేసి,తుపాకులు కాల్చారు 5 గురుకార్మికులు చనిపోయారు. 50 మందికి గాయాలు తగిలాయి. 30 మంది అరెస్టు చేయబడ్డారు.

స్టేట్‌కాంగ్రెసు నాయకులపై నైజాంప్రభుత్వ నిర్బంధాలు

(మా విలేఖరి)

హైదరాబాదు, జనవరి 12

నైజాం ప్రభుత్వం ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలతోబాటు స్టేటుకాంగ్రెసు సంస్థపైనగూడా నిర్బంధవిధానం రోజు రోజుకు తీవ్రతరం చేస్తూన్నది

తెలంగాణా స్టేటు కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

తెలంగాణా స్టేటు కాంగ్రెసు రాష్ట్రశాఖ అధ్యక్షులగు శ్రీ జమలాపురం కేశవరావు గారిని ఇల్లెందులో స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. రాజద్రోహకరముగా ఉపన్యసించినారనే నేరం వీరిపై మోపబడింది మరునాడు స్థానిక కోర్టునుండి జామీనుపై శ్రీ రావుగారు విడుదల చేయబడ్డారు.

మధిర తాలూకా స్టేటుకాంగ్రెసు కమిటీ కార్యదర్శి అరెస్టు

మధిర, జనవరి 14

4-1-47 తేదీన మధిరతాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి యగు శ్రీ వి. గిరి తిరుమలరావుగారిని స్థానిక పోలీసులు, ప్రభుత్వ వ్యతిరేక ఉపన్యాసం ఇచ్చినారనే నేరంపై అరెస్టుచేసి. జైలులోపెట్టారు. ఇంతవరకు [illegible] విచారణ జరగలేదు జామీనూ [illegible]

వరంగలు కాంగ్రెసు నాయకుని అరెస్టు

కాంగ్రెసు ముఖ్యనాయకులలో నొకరగు శ్రీ రాజలింగంగారు వరంగలు జిల్లాలో వుండకూడదను నిషేధాజ్ఞను ధిక్కరించి వరంగలు పట్టణాని కొచ్చారు. వీరు తమ ఉద్దేశాన్ని మొదలే అధికార్లకు తెలియజేశారట. స్థానికపోలీసులు వీరిని అరెస్టు జేశారు.

వరంగలులో స్టేటు కాంగ్రెసు కార్యకర్త యగు మొగలయ్యగారిని గూండాలు హత్య జేసిన సందర్భంలో శ్రీ రాజలింగంగారిని మరిఇద్దరిని ప్రభుత్వం వరంగల్లులో ఉండకుండా నిషేధించింది.

మొత్తం 100 మంది కాంగ్రెసు కార్యకర్తల అరెస్టులు, కేసులు

హైద్రాబాదు రాష్ట్రమంతటా 100 మంది స్టేట్ కాంగ్రెసు కార్యకర్తలు ఇంతవరకు అరెస్టు చేయబడి, వారిపై కేసులు నడుపబడుచున్నట్లు, తెలంగాణా రాష్ట్ర కాంగ్రెసు [illegible]

కాన్పూరు కాల్పులను నిరసించడంలో
లక్నో అతివాదుల ఐక్యత

(మా విలేఖరి)

లక్నో, జనవరి 12

జనవరి 6 వ తేదీని కాన్పూరులో జరిగిన కాల్పులపట్ల (8 గురు కార్మికులు చనిపోయారు) నిరసన తెల్పడానికి 10 వ తేదీని లక్నోలో వివిధ కార్మికసంస్థల ప్రతినిధులు సమావేశమయారు. 24 యూనియనుల తరపున కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టు, ఫార్వర్డుబ్లాకు ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయారు. మరునాడు లక్నో పట్టణమంతటా సానుభూతిసమ్మె, ఊరేగింపు, బహిరంగసభ జరపడానికి ఏకగ్రీవంగాతీర్మానింపబడింది.

మరునాడు పట్టణమందలి కార్మికులు సానుభూతిసమ్మె చేశారు. బ్రహ్మాండమైన ఊరేగింపుతో కౌన్సిల్ భవనంవద్దకువెళ్ళారు. ఈఊరేగింపుకి స్థానికకమ్యూనిస్టు నాయకులు సోషలిస్టు నాయకులు. ఫార్వర్డుబ్లాకువారు నాయకత్వం వహించారు. ఊరేగింపుకౌన్సిల్ భవనం చేరుకున్నతర్వాత కార్మికులు గేటు బయటకూర్చున్నారు. అప్పుడు కౌన్సిల్ హాలులో కాల్పులనుగూర్చి అడ్జర్న్‌మెంటు ప్రతిపాదనపై చర్చజరుగుతోంది. బయట "కాన్పూరు హంతకుల్ని ఉరితీయాలి:" "కార్మిక నాయకుల్ని విడుదలచేయాలి!" మొదలైన నినాదాలు ప్రతిధ్వనించాయి.

బహిరంగసభలో ఖండన పరంపరలు

సాయంత్రం 6 గంటలకు అమీనాబాద్ మైదానంలో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. కన్హయలాల్‌శ్రీవాస్తవ (కాంగ్రెస్ సోషలిస్టు) సభకు అధ్యక్షత వహించారు. కన్హయలాల్ ఉపన్యసిస్తూ "యు. పి. రాష్ట్రంలో కాంగ్రెసుమంత్రివర్గం అధికారంలో ఉన్నప్పటికీ. పాత నిరంకుశాధికారుల చేతుల్లోనే పెత్తనమంతా వుంది. ప్రజామంత్రివర్గానికిది సిగ్గుచేటు" అన్నారు.

శ్రీమాలి (కమ్యూనిస్టు) ఉపన్యసిస్తూ, కార్మికవర్గ ఐక్యతను చెడగొట్టడానికి మిల్లు యజమానులు. నిరంకుశోద్యోగులు చేసే కుట్రను కాంగ్రెసు మంత్రివర్గం భగ్నమొనర్చాలని హెచ్చరించాడు.

కాల్పులపై వెంటనే అనధికార విచారణ జరపాలనీ. నేరస్థుల్ని శిక్షించాలనీ. కార్మిక నాయకుల్ని విడుదలచేయాలనీ, చనిపోయిన వారి కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలనీ, వకీల్ (కమ్యూనిస్టు), ధులీచంద్ (కాంగ్రెసుసోషలిస్టు) మొదలైన నాయకులు ఉపన్యసించారు

సభ పూర్తిఅయాక, వివిధపార్టీలకు చెందిన నాయకులు కరస్పర్శచేసుకొని. వెళ్ళిపోయారు.

శాసనసభలో చర్చ
అనుకూలంగా వోటు చేయరాదని ఆజ్ఞ

నిన్న శాసనసభలో కాన్పూరు కాల్పుల్ని గూర్చి రాజారాంశాస్త్రి (కాంగ్రెసు సోషలిస్టు) ప్రతిపాదించిన తీర్మానం చర్చకు వచ్చింది కాల్పులనుగూర్చి విచారించేందుకు ఎడిషనల్ డిసిక్టు మేజస్ట్రేటుకు ఉత్తరువులు జారీ[illegible] అనవసరమనీ, నిరుపయోగమనీ ప్ర[illegible] పంతు ఉపన్యసించారు. కాని. రాజారాం[illegible] తన తీర్మానాన్ని ఉపసంహరించుకోసం[illegible] చర్చ అనవసరమనే వారు ఎంద[illegible] చేతులు ఎత్తమని స్పీకరు ఉత్తర్వు చేశా[illegible] మంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శు[illegible] తప్ప (మొత్తం 20 మంది) మిగతా [illegible] సభ్యులందరూ చేతులెత్తారు.

ఈ ఐక్య ప్రజావాంఛను నిరంకుశ[illegible]తులతో అణపడానికి మంత్రులు నిశ్చయి[illegible]కున్నారు. కాంగ్రెస్ సభ్యులందరూ అడ్జ[illegible]మెంటు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు [illegible] తీరాలనీ, లేకుంటే చర్యతీసుకోబడుతుంద[illegible] పార్టీ అజ్ఞను 'విప్'ద్వారా జారీ చేశారు.

రాజారాంశాస్త్రి ఐక్యతా వ్యతిరేక ధోరణి

రాజారాంశాస్త్రి తన అడ్జర్న్‌మెంటు [illegible] పాదనపై ఉపన్యాసం ప్రారంభించా[illegible] ఆయన కార్మికుల తరపున గట్టిగా నిల[illegible] వాదించడానికి బదులు కమ్యూనిస్టు వ్యతి[illegible] ప్రచారంద్వారా కార్మికవర్గ ఐక్యతనవి[illegible]న్నము చేయుదలచాడు. కాన్పూరు కార[illegible]లలో కమ్యూనిస్టులకు పలుకుబడి ఏమా[illegible] లేదన్నాడు. వారు సర్వ్యాప్తసమ్మెలను [illegible] గొడుతున్నారన్నాడు. ప్రభుత్వం క[illegible] విస్తులపట్ల, తనఅనుచరులపట్ల వి[illegible] చూపకపోవడం విచారించదగ్గవిష[illegible]మన్నాడు. కాల్పులవిషయమై ప్రభు[illegible] అనధికార విచారణజరుపుతే చాలునన్నా[illegible] నాయకుల విడుదలవిషయంగాని, చనిపో[illegible] వారి కుటుంబాలకు నష్టపరిహారం విష[illegible]గాని, అధికారుల్ని శిక్షించే విషయం[illegible] 144 సెక్షను రద్దుచేసే విషయంగాని, [illegible] మాట చెప్పలేదు.

తరవాత గంగాసాహే అనేవ్యక్తి యిలా ఉపన్యసించాడు: "స్థానికాధికా[illegible] సమ్మెను వ్యతిరేకించే కాంగ్రెసువా[illegible] కూడా ఎందుకు అరెస్టు చేయవలసివచ్చి[illegible] నాకు తెలియడంలేదు. అల్లరులకు కా[illegible]రైన కమ్యూనిస్టులయెడ, ప్రభుత్వంతో [illegible] కారంచేసే కాంగ్రెసువాదులయెడ తారత[illegible] చూపకపోవడం ఏమీ బాగులేదు. సహ[illegible] నిరాకరణోద్యమం రోజుల్లో ప్రభుత్వాని[illegible]కూలంగా పనిచేసే 'అమాన్ సభ' [illegible] నిషేధం ఉండేదికాదు. ఒక్క కాంగ్ర[illegible] సభలపైమాత్రమే వుండేది. అలాగే ఇవ[illegible] కూడా, కాంగ్రెసుసభలమీద నిషేధ[illegible] లేకుండా ప్రభుత్వం చూడాలి.

లీగ్‌సభ్యులు అడ్జర్న్‌మెంటు తీర్మా[illegible] బలపరుస్తూ ఇలా విమర్శించారు. "ఈ [illegible] స్యను కేవలం కమ్యూనిస్టులకూ. కాం[illegible] వాములకూ మధ్య ఏర్పడ్డ తగాదాగా [illegible] చడం మాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. [illegible] సమస్య ఏమంటే, కాన్పూరు మిల్లు [illegible] మానులు. స్థానికాధికారులు కలిసి [illegible] [illegible] చేయ పూనుకున[illegible] [illegible] చేయడంకూడా [illegible] మంత్రివర్గం వారివి [illegible] [illegible] కర్తవ్యం."

మంత్రులకు ధైర్యం వచ్చి[illegible]

రాజారాంశాస్త్రి ఉపన్యాసం విన్నత[illegible] మంత్రులకు ధైర్యం వచ్చింది. తీర్మా[illegible]

దేశమంతటా కమ్యూనిస్టు ఆఫీసులపై పోలీసుదాడి

ఇండ్లసోదాలు, నాయకుల అరెస్టు

సంపాదకీయం

భారత దేశమంతటా 14 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులను, కార్మిక-కర్షక ప్రజాసంఘాల ఆఫీసులను పోలీసులు సోదా చేసినట్లు వార్తలు వచ్చాయి. బొంబాయిలోని కేంద్రపార్టీ ఆఫీసుని, 'పీపుల్సు ఏజ్' పత్రికాఫీసును, ముద్రణాలయాన్ని, నాయకుల ఇళ్ళను, విద్యార్థి మహాసంఘ ఆఫీసులను సోదాచేశారు. కామ్రేడ్ అధికారిని, రమేష్‌చంద్రను అరెస్టుచేశారు.

భారత దేశాన్ని బానిసత్వంలో వుంచడానికి బ్రిటిషు సామ్రాజ్యవాదులు వేసుకొన్న మిలిటరీ ప్లానులను తెలిపి రహస్య సర్క్యులరును 'పీపుల్సు ఏజ్' పత్రిక 1946 మే నెలలో ప్రకటించింది. వీటిని ఆధారంగా చేసికొని కామ్రేడ్ రమేష్‌చంద్ర బ్రిటిషు సామ్రాజ్యవాదుల గుట్టును బట్టబయలు చేస్తూ వ్రాశాడు. ఇవి ప్రభుత్వ రహస్యాలకు సంబంధించినవనే సాకుతో యీ సోదాలు, అరెస్టులు జరిగాయని అసోసియేటడ్ ప్రెస్ వార్తలు తెల్పుతున్నాయి. ఇండియా ప్రభుత్వ సి. ఐ. డి. (గూఢచారి) శాఖ అసిస్టెంటు డైరెక్టర్‌జనరల్ యీ సోదాల పెత్తనంది జరిపించాడు. ఎట్టి పత్రాలు కూడా ఆఫీసులలో వున్న కాగితాలు తీసికొపోతున్నారు.

ఈ సోదాలు, అరెస్టులు ఒక బొంబాయిలోనే కాదు. భారతదేశమంతటా ముఖ్యనగరాలలో ఒకే సమయంలో జరిగాయి. కలకత్తాలో రాష్ట్ర ఆఫీసు, "స్వాధీనత" పత్రికా కార్యాలయం, రాజ్యాంగపరిషత్ సభ్యుడైన కామ్రేడ్ సోమనాథలాహిరి ఇల్లు, రైతు-కార్మికసంఘాల ఆఫీసులు సోదా చేయబడ్డాయి. మొత్తం 32 అరెస్టులు జరిగినవి యింతవరకు తెలిసింది.

కటక్‌లోనూ, పాట్నాలోనూ, కాన్పూరు, లక్నో, బెనారెస్, అలహాబాదుల్లోనూ, ఢిల్లీలోనూ, లాహోరులోను, కరాచీలోను పార్టీ ఆఫీసులపై దాడులు జరుగుతున్నాయి. వివరాలు యింకా తెలియలేదు.

పై రహస్య సర్క్యులరును కమ్యూనిస్టు పత్రికలేగాక 'ఫ్రీప్రెస్ జర్నల్' 'బొంబాయి క్రానికల్' వగైరా పత్రికలు కూడ ప్రకటించాయి. అంతేగాక ప్రకటించి 7 నెలలు గడిచిపోయింది. యీ విధంగా ఇపుడు ఒక్కసారి దేశమంతటా సోదాలు చేస్తున్నారంటే కమ్యూనిస్టుపార్టీపైన పోలీసులు కత్తికట్టారని స్పష్టంగా బోధపడుతూంది. దీనికి కారణం ఏమిటి?

బ్రిటిషు సామ్రాజ్యవాదులు 40 కోట్ల భారతీయులను బానిసలుగా తొక్కిపుంచడానికి చేస్తున్న రహస్య కుట్రలను కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే బట్టబయలు చేస్తూంది. వంస్థానాధీసులతో గూఢపుతాలీచేసి మిలిటరీ కేంద్రాలను నిర్మించి భారతప్రజల స్వాతంత్ర్యోద్యమాలను అణచివేయాలని వేస్తున్న రహస్యప్లానులను ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ తెలియజేస్తూంది. కార్మిక, కర్షక పీడితప్రజలలో ప్రబోధం కలిగించి, ఐకమత్యంతో తమహక్కులను రక్షించుకొనేలా వారిని సంఘటితపరుస్తూంది. ప్రజా పోరాటాలను ముందుండి నడుపుతూంది.

ప్రజలలో చీలికలు పెట్టి, కాంగ్రెస్-లీగ్ తగాదాలను రెచ్చగొట్టి తమ ప్లానులను అమలుజరపాలని బ్రిటిషు ప్రభుత్వం ప్రయత్నించుతోంది. బ్రిటిషు కుట్రను బయటపెట్టి, ప్రజాపక్షాలన్నిటిని ఐక్యపరచి భారతస్వాతంత్ర్యాన్ని వెంటనే సాధించాలని కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తూంది. ఇది సహించలేక బ్రిటిషు పేజంట్లయిన పోలీసు అధికారులు కమ్యూనిస్టుపార్టీపై దాడి ప్రారంభించారు.

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ లీగు మంత్రులు అధికారంలో వున్నారు. కాంగ్రెసు - లీగు నాయకులు తమలోతాము పోట్లాడుకుంటూ సామ్రాజ్యవాదులతో రాజీ బేరాలువద్దు, అందరం కలిసి ప్రజాబలంతో స్వాతంత్ర్యం సాధించుదామంటున్న కమ్యూనిస్టుల మాటలు లాభసేరగాళ్ళకు కంటగింపుగా వున్నాయి. రెచ్చగొట్టి కార్మికుల సమ్మెలను, రైతుపోరాటాలను తెస్తున్నారని కమ్యూనిస్టులను కాంగ్రెసు-లీగు నాయకులు నిందించుతున్నారు.

ఇది అదునుగా చూసి పోలీసు-మిలిటరీ అధికారులు కమ్యూనిస్టు పార్టీని, ప్రజా ఉద్యమాలను అణచివేయ పూనుకున్నారు. దేశమంతటా జరుగుతున్న పోలీసు దాడులు, అరెస్టులు, కాల్పులు యివన్నీ దీని ఫలితమే. స్వాతంత్ర్యోద్యమంలో ముందున్న కమ్యూనిస్టులను, కార్మిక-కర్షక ప్రజాశక్తిన్ని అణచివేస్తే తమకు అటంకం వుండదని బ్రిటిషు సామ్రాజ్యాధికారుల ప్రయత్నం. వచ్చే అపఖ్యాతి కాంగ్రెసు-లీగు మంత్రివర్గాలకు వస్తుంది. ఫలితం బ్రిటిషు సామ్రాజ్యవాదులకు దక్కుతుంది. ఇదే నేడు జరుగుతున్న పోలీసు దాడులలోని రహస్యం.

భారత స్వాతంత్ర్యాన్ని కోరేవారంతా ఈ బ్రిటిషు కుట్రను గ్రహించాలి. నేడు కమ్యూనిస్టు పార్టీపైనా ప్రజాపుద్యమాలపైన జరుగుతున్న పోలీసుదాడి భారత స్వాతంత్ర్యాన్ని అణచివేయాలనే ప్రయత్నమని గుర్తించాలి. దేశభక్తులంతా పోలీసు నిరంకుశత్వాన్ని నిరసించాలి. ప్రజలంతా ఐకమత్యముతో సభలు, వూరేగింపులు జరిపి ప్రభుత్వ చర్యను ఖండించాలి. అరెస్టుచేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరాలి.

మద్రాసు, మధురలో కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

బహిరంగసభలో ఖండన

బెజవాడ, జనవరి 12

జనవరి 12 వ పొన్నం వీరరాఘవయ్యగారి అధ్యక్షతక్రింద బెజవాడలో బహిరంగసభ జరిగింది. రాష్ట్రకార్మిక నాయకులు, విల్లమర్తి వెంకటేశ్వర్లు, యం. యల్. ఏ గారు వుపన్యసిస్తూ మద్రాసులో, మధురలో జరిగిన అరెస్టులను ఖండించారు. "కార్మికులకు అండగావుండిన కమ్యూనిస్టుపార్టీని మద్రాసుప్రభుత్వం ధ్వంసంచేయుటకు పూనుకొని, కమ్యూనిస్టులు విధ్వంసం చేస్తున్నారని నాటీలు ప్రోత్సహిస్తున్నారని పై తప్పుడు నేరాలు పెట్టుచున్నారు. ఇలాంటి కేసులు కార్మిక వుద్యమాన్నే తీవ్రంగా దెబ్బకొట్టుటకు దారితీస్తాయి యజమానుల లాభాలను, అక్రమాలను సమర్థించుటకు తోడ్పడతాయి. కాబట్టి కార్మికులంతా మేల్కొనాలి" అని వెంకటేశ్వర్లుగారు చెప్పారు.

అలగానిపాడు సభలో సుందరయ్యగారి ఖండన

అలగానిపాడు, జనవరి 2

అలగానిపాడులో స్థానిక యువజనసంఘం మహిళాసంఘం, కమ్యూనిస్టుపార్టీల యాజమాన్యమున బహిరంగసభ జరిగింది. కార్మికులకు జరిగే అన్యాయాలపై వుపన్యసిస్తూ, ప్రత్యేకంగా మొన్ననే మధుర, మద్రాసుల్లో జరిగిన కమ్యూనిస్టునాయకుల అరెస్టును కామ్రేడ్ సుందరయ్య ఖండించారు. ఇట్టి అక్రమాలను అపగలశక్తి, మంత్రులను దిద్దగలబలము ప్రజల్లోనే వున్నాయని వారే స్వాతంత్ర్యపోరాటంలో ముందు నిలబడాలని పుపన్యాసకులు ప్రజలను హెచ్చరించారు.

నాగపూర్ సమ్మె

గ్లాసు పరిశ్రమలోను, మరికొన్ని యితర పరిశ్రమలలోనూ సమ్మె చేస్తున్న కార్మికులమీద సానుభూతిగా నాగపూర్‌లో బట్టల మిల్లు కార్మికులందరూ జనవరి 14 వ తేదీన

రైల్వే అడ్‌జూడికేషన్

రిలీవింగ్ స్టాఫ్‌ను పెంచాలి

లీవురూల్సులో తిరగతుల పోవాలి

మద్రాసు, జనవరి 11

జనవరి 4 న ప్రారంభమయిన విచారణ ఇంకా సాగుచున్నది. ఇంతవరకు 21 మంది సాక్షులు విచారించబడ్డారు. వివిధ డిపార్టుమెంటుల్లో పనివారలకుండే కష్టాలు కళ్ళకు కట్టినట్లు విచారణలో సాక్షులు నిరూపిస్తున్నారు. ఇంటర్‌మిటెంట్ అనే పేరున తక్కువ స్టాఫ్‌తో రోజుకు 12 గంటలు చేయిస్తున్నారు. న్యాయంగా తమకురావలసిన లీవును గూడ తగినంత రిలీవింగ్‌స్టాఫ్ లేకపోవడంవలన కార్మికులు వినియోగించుకోలేకపోతున్నారు. చావు, పెండ్లి మొదలైన అత్యవసర సమయాల్లో గూడ ఆఫీసర్లు సెలవును నిరాకరిస్తున్నారు. విశ్రాంతి తక్కువగుటచే జబ్బులు ఎక్కువలవి వస్తున్నవి. రైల్వే డాక్టర్లు "సిక్కు" అని సర్టిఫై చేయుటకు రు 10, 15 లు పైగా స్టాఫ్‌నుండి లంచాలు కోరటం అలవాటైపోయింది. గుమాస్తాలు రాత్రిళ్ళు గూడ ఓవర్‌టైము చేయాల్సివస్తోంది. ఓవర్‌టైము చేసినా, ఎక్కువ అలవెన్సు ఇవ్వడంలేదు. సిగ్నల్ మెన్లు, వైర్‌లెస్ ఆపరేటర్లు మొదలు, చేతులు తోడించి పనిచేయాల్సినా 12 గంటల డ్యూటీ తప్పడంలేదు. నామమాత్రం టెలిగ్రాఫ్ ప్యూనులేగాని, వారిచే స్టేషనులలో అద్దమైన చాకిరి చేయిస్తున్నారు. రన్నింగ్ స్టాఫ్ డ్రయివర్లు, ఫైర్‌మన్లు గార్డులు విశ్రాంతి లేకుండా జబ్బమీద 12 గంటలనుండి 16, 18 గంటలు గూడ వేదిలా బాధపడుతున్నారు. ఇంజనీరింగ్ డిపార్టుమెంటు మీనియల్ స్టాఫ్‌కు రిలీవింగ్‌స్టాఫ్ అంటూలేనేలేదు. ఎవరయినా పనికిరాకపోతే ఆ పని గూడ తక్కినవాండ్లే చేయాల్సి రావడం. పి. డబ్ల్యు. ఐ. ఇన్‌స్పెక్టర్లు స్టాఫ్‌చే ఇండ్లలో స్వంతపని చేయించుకోటం పరిపాటయిపోయింది బ్రేక్స్‌మన్‌ను, బ్రేక్స్ పోర్టర్లను తక్కువజీతం మీద నియోగించి అధికబాధ్యతగల గార్డుపని చేయిస్తున్నారు.

పనిగంటల నియామకం విషయంలో ఇంటర్మిటెంట్ పద్ధతి రద్దుకావాలని, అధికంగా శ్రమతుండే రన్నింగ్‌స్టాఫ్ మధ్యలయిన తిరగతులకు రోజుకు 6 గంటల నుండి 8 గం. కు మించకుండా ఉండాలని, అధికంగా చేయబడిన 2 గం. కు రెట్టింపు జీతం ఇవ్వాలని, తక్కిన పనివాండ్లకు రోజుకు 8 గం. చొప్పున వారానికి 42 గం. పని కావాలని, లీవును ఉపయోగించుకొనేదానికి 100కి 25 మంది రిలీవింగ్ స్టాఫ్ ఉండాలని, లీవురూల్సు విషయంలో సబార్డినేట్, మీనియల్‌అనే తారతమ్యం రద్దుకావాలని, రైల్వేస్టాఫ్‌కు పబ్లిక్ సెలవుదినాలు ఇవ్వాలని కోరబడింది.

కాన్పూరులో మరల 69 మంది అరెస్టు

కాన్పూరు, జనవరి 13

నేడు జుహా ప్రాంతంనుండి 2 వేల మంది కార్మికులు ఊరేగింపుతో వస్తూండగా పోలీసులు 69 మందిని అరెస్టుచేసి, ఊరేగింపును చెదరగొట్టేసారు. సినామూ పోలీసు స్టేషను ప్రాంతంలో 24 గంటలు కర్ఫ్యూ ప్రకటించబడింది. పోలీసుల చర్యకు అసమ్మతిగా లెబర్ పార్కులో పౌరులు సమావేశం అయ్యారు. వారినికూడా పోలీసులు చెదరగొట్టేసారు.

కరాచీ రేవుపనివారి సమ్మె ముగిసింది

కరాచీ, జనవరి 16

పదిరోజులనుండి జరుగుతూన్న కరాచీ రేవుపనివారి సమ్మె ముగిసింది. ఇదివరకు నియమించబడిన విచారణ స్థల తీర్పు ప్రకారం ఇచ్చే రు 2-8-0 లు ప్రతిరోజు పనివుండదు గనక చాలదని కార్మికుల అభిప్రాయం. సింధుప్రధాని కార్మికనాయకులతో సంప్రదించి సంధి కుదిర్చారు. ఈ సంధి ప్రకారం కార్మికులకు పగటిపూట పనికి రు 3-2-0 లు, రాత్రిపూటపనికి 3-12-0 లు కూలి ఇస్తారు. కూలీలు ఇతర కోర్కెలను ప్రభుత్వపు విచారణకర్తకు విడిచిపెదతారు.

ఢిల్లీ రాష్ట్రంలో 5000 ఉపాధ్యాయుల సమ్మె

విద్యార్థుల సానుభూతి ప్రదర్శనాలు

న్యూఢిల్లీ, జనవరి 13

ఢిల్లీరాష్ట్రంలో 355 హైయర్‌గ్రేడ్ ప్రాథమికపాఠశాలలలోని 5 వేలమంది ఉపాధ్యాయులు నేటినుండి సమ్మె ప్రారంభించేరు. లక్షమంది విద్యార్థులు ఈ సమ్మె జరుగుతూన్న పాఠశాలలలో చదువుతున్నారు. వీరంతా మామూలుగా పాఠశాలలకు వెళ్ళి, అక్కడినుండి వూరేగింపులుగా బయలుదేరి నగరవీధులలో ప్రదర్శనాలు చేసేరు.

తమ జీతాల స్కేళ్ళను పెంచాలనీ, ఇంటి అద్దెబత్తాలివ్వాలనీ, ప్రావిడెంటుఫండు నివ్వాలనీ, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పరీక్షకేంద్రంకొరకు 1100 విద్యార్థుల సమ్మె

పాట్నా, జనవరి 12

పాట్నా యూనివర్సిటీ సిండికేట్‌వారు యూనివర్సిటీ పరీక్షకు బీహార్ నేషనల్ కాలేజీని కేంద్రంగా అంగీకరించలేదు. దానికి అసమ్మతి తెలుపుతూ, తమ కాలేజీకి పరీక్ష కేంద్రం యివ్వవలసిందని కోరుతూ బీహార్ నేషనల్ కాలేజి విద్యార్థులు 11 వందలమంది నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు.

గుడివాడ హైస్కూల్ 1000 విద్యార్థులసమ్మె

గుడివాడ, జనవరి 12

గుడివాడ హైస్కూల్లో, 15 మంది స్కూలుఫైనలు విద్యార్థులు డిటెన్ చేయబడ్డారు. దీనికి అసమ్మతిగా 4,5,6 ఫారాలకు చెందిన 1000 విద్యార్థులు జనవరి 10 నుండి సమ్మె ప్రారంభించారు. ఈసమ్మెలో విద్యార్థిఫెడరేషన్, విద్యార్థికాంగ్రెసు, ముస్లిం విద్యార్థిసంఘం, నిమ్నజాతి విద్యార్థిసంఘం ఐక్యంగా పాటుబడుచున్నారు.

సత్తెనపల్లి హైస్కూల్లో డిటెన్షన్ల రద్దు

సత్తెనపల్లి, జనవరి 12

డిటెన్షన్లకు వ్యతిరేకంగా సత్తెనపల్లి హైస్కూలు విద్యార్థులంతా ఏకమై సమ్మె చేశారు. సమ్మెను కాంగ్రెసు - కమ్యూనిస్టు-లీగు నాయకులు బలపరిచారు. దీని ఫలితంగా డిటెన్షన్లు రద్దు చేయబడ్డాయి.

డిటెన్షన్ వ్యతిరేకసభ

కంకిపాడు, జనవరి 11

జనవరి 11 న కంకిపాడులో యలమంచిలి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. విద్యార్థిసంఘ కార్యకర్తలు అయినటువంటి టి. యస్. ఆర్. అంజనేయులుగారు డిటెన్షన్ సమస్యను గురించి ఉపన్యసించినారు. డిటెన్ చేయబడిన విద్యార్థులందరిని సప్లిమెంటరీ లిస్టుప్రకటించి పరీక్షకు పంపాలనికోరారు.

కోలవెన్నులో డిటెన్షన్ వ్యతిరేకసభ

12-1-47 న కోలవెన్నులో విద్యార్థులు సమావేశమై డిటెన్ చేయబడిన విద్యార్థులందరిని సప్లిమెంటరీ లిస్టులో ప్రకటించి పరీక్షలకు పంపాలని, కోరారు. విద్యాలయాలలో పోలీసుల జోక్యాన్ని ఖండిస్తూ తీర్మానాలు చేశారు.

తురుమెళ్ళలో డిటెన్షన్‌లులేవు

తురుమెళ్ళ హైస్కూలులో 28 మంది స్కూలుఫైనలు విద్యార్థులను డిటెన్షన్ లేకుండా పరీక్షలకు పంపారు.

గుడివాడ మోటారు కార్మికుల సమ్మె నోటీసు

గుడివాడ, జనవరి 12

గుడివాడ డివిజన్ మోటారుకార్మికులు

ప్రభుత్వ గుమాస్తాలు విజయం సాధించారు

కలకత్తా, జనవరి 13

సప్లయిశాఖగుమాస్తాలు 28 రోజులపాటు సమ్మెచేసి విజయంపొందారు. జనవరి 10వ తేదీన కలకత్తాలో ప్రభుత్వగుమాస్తాలు, పనివారూ 20 వేలమంది సమ్మెదారులకు సానుభూతిగా సార్వజనిక సమ్మె జరగడంతో ప్రభుత్వోద్యోగులు కదిలేరు. డైరెక్టరు న్యూఢిల్లీకి విమానంలో పరుగెత్తివెళ్ళి యూనియనుతో సంధిపత్రంమీద సంతకంపెట్టాడు. ఉద్యోగాలనుండి తొలగిస్తూనూ, ఎక్కువ ఉద్యోగాలకు మారుస్తూనూ జారీచేసినఆజ్ఞలు జనవరి 31 వరకు అమలుజరపకూడదు. ఆ ఉద్యోగులతో సంప్రదించిగాని వారి విషయం ఏమిచేయడానికి వీలులేదు. సమ్మెదారులపై కసితీర్చుకోరాదు. సమ్మెకాలం సెలవుగా పరిగణించాలి. పోలీసు కేసులు తీసివేసుకోవాలి. ఇదివరకు వుద్యోగాలనుండి తొలగించినవారికి మారు వుద్యోగాలు చూపాలి.

ప్రభుత్వపు గుమాస్తాలు స్వశక్తితో మొట్టమొదటి పర్యాయం తమ కోర్కెలను సాధించగలిగారు.

కోయంబత్తూరు సమ్మె వాయిదాపడింది

ప్రధాని చర్చలకు పిలిచారు

కోయంబత్తూరు, జనవరి 13

నేడు ప్రారంభం కావలసియున్న కోయంబత్తూరు బట్టలమిల్లు కార్మికుల సమ్మె జనవరి 25 నాటికి వాయిదా వేయబడింది. మద్రాసు ప్రధాని ప్రకాశంగారు కోయంబత్తూరువెళ్ళి కార్మికుల, యజమానుల ప్రతినిధులతో సంప్రదించారు. జనవరి 17 వ తేదీన కార్మికుల యజమానుల ప్రతినిధులు, ప్రధాని, కార్మిక మంత్రి కలిసి చర్చలు జరపడానికై మద్రాసు రమ్మని ఆహ్వానించారు. ఆ కారణంచేత సమ్మె వాయిదా పడింది.

లోకల్‌బోర్డ్సు మంత్రికి మ్యునిసిపల్ కార్మికుల మెమొరాండం

విజయవాడ, జనవరి 10

జనవరి 9 న బెజవాడ మునిసిపల్ వర్కర్సుయూనియన్ ఆధ్వర్యాన 200 మంది వర్కర్లు పెద్ద ఊరేగింపుతో మద్రాసు లోకల్‌బోర్డు మంత్రి డేనియల్ థామస్‌గారిని కలిసి తమకోర్కెల మెమొరాండాన్ని సమర్పించుకొన్నారు.

నెలకు రు. 45 లు జీతం కావలెనని క్రిస్టమస్‌బోనసు మ్యునిసిపల్ వర్కర్లకు కూడా ఇవ్వాలని, సెలవులు కావలెనని కోరారు. ఇంకా ఇతర కోర్కెలు మనవి చేసుకొనుచుండగానే తీరికలేదంటూ మంత్రిగారు వెళ్ళిపోయారు.

పెదన ఫ్యాక్టరీ వర్కర్స్

30-12-46 పెదన ఫ్యాక్టరీవర్కర్సు యూనియన్ చే యివ్వబడిన మెమొరాండం ప్రకారం జీతపు, కూలీరేట్లను 27-1-47 లోగా అంగీకరించనిచో పెదనలోని అన్ని మిల్లులలోని కార్మికులు సమ్మె చేయుటకు

మాజీ సైనికుల మహాసభ

ఆఫీసర్ల వుద్యోగాలన్నీ భారతీయులకే

పని దొరికేవరకు మాజీ సైనికులకు రు. 30 అలవెన్సులివ్వాలి

బెజవాడ, జనవరి 12

కృష్ణాజిల్లా మాజీసైనికుల ప్రథమసమావేశం బెజవాడలో యీనెల 12 న కెప్టెన్ కె. యస్. శాస్త్రిగారి అధ్యక్షతక్రింద జరిగింది. జిల్లాలో వివిధ తాలూకాలకు చెందిన 400 మందిమాజీ సైనికులు సభకు హాజరైనారు.

మాజీ హవల్దార్ క్లార్కు ఎ. బి. రెడ్డిగారు ఇలా వుపన్యసించారు. "ప్రాణానికి కూడ లెక్కచేయకుండా యీ కడుపు నింపుకోవడానికై మిలిటరీలో జేరాం. సైన్యంలోకి తీసికొనేప్పుడు బూటకపు స్వర్గం అరచేతిలో చూపారు. యుద్ధం గెల్వగానే చీకేసిన నిమ్మకాయకు పట్టిన గతే మనకూ పట్టింది. తిరిగి తిండికోసమే ఎక్సేంజి ఆఫీసుల వద్ద పడిగాపులు కాయవలసి వస్తుంది."

ఇన్‌స్ట్రక్టర్ రూబేన్‌గారు వుపన్యసిస్తూ ఇలా చెప్పారు. "ఈ కరువురోజుల్లో బ్రతుకు దుర్లభంగా వున్నది. మన జీవనోపాధికై మనకు ప్రభుత్వం బంజర్లు ఇవ్వాలి సాగుబడి చేయుటకై మదుపు పెట్టాలి. పుయ్యూరులాంటి సెంటర్లు ఇంకా ఎక్కువ పెట్టాలి సివిలియన్ ట్రైనింగు మాజీ సైనికులకందరికీ ఏర్పాట్లు చేయాలి."

టి. లాజరస్‌గారి వుపన్యాసం సభికులందరిలో ఆవేశం కల్గించింది. వారు ఇలా మాట్లాడారు. "మాజీ సైనికుల సంఘంలో పార్టీ విభేదాలు కూడదు. మనమంతా మన సంఘాన్ని బలపరచాలి. జవాను పతనానికి మనం ఎంతోతోడ్పడ్డాం ప్రభుత్వం మనకు చేసినవాగ్దానాలుతీర్చలేదు. మనలనుప్రభుత్వం యెంతో గౌరవిస్తూందని తియ్యని మాటలు చెప్పుతున్నారు. గౌరవంమాటఅలావుంచండి. కాల్తున్న కడుపుకు వెంటనే తిండి కావాలి.

నేడు అధికారంలోవున్న ప్రజా ప్రభుత్వాలు మన దేశాభిమానాన్ని శంకించటానికి వీలులేదు. అస్సాంలో వున్నప్పుడు కోర్టుమార్షల్‌కుకూడ జంకకుండా మన సైనికులు నెహ్రూగారిని చూడటానికి వెళ్ళారు. ఆబ్బటాబాదులో వున్నప్పుడు కాంగ్రెసు మంత్రులను చూడాలనిందేనని పట్టుబట్టాం. నేడు అధికారంలో వున్నవారికంటే మనం దేశభక్తిలో ఏమాత్రం తీసిపోము. తిరిగి అవసరమైతే దేశంకొరకు ప్రాణాలు ధారపోయటానికి సిద్ధంగా వున్నాము."

తమ కష్టాలన్నీ వివరిస్తూ వి. నాగేశ్వరరావు వి. రత్నం, షేక్ షిలామసాహెబ్, పి. వి. రావుగార్లు మాట్లాడారు.

భారత సైన్యంలో ఆఫీసర్లంతా భారతీయులే వుండాలి. మాజీసైనికులందరికి పని దొరికేవరకు నెలకు రు 30 చొ|| అలవెన్సులు ఇవ్వాలి. మోటారు డ్రైవరుగా పని చేసినవారికి ఫీజు లేకుండా లైసెన్సులు ఇవ్వాలి. మాజీసైనికుల సంఘం గుర్తించబడాలి. వీరికి సోల్జర్లబోర్డులోను, అన్ ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలోను ప్రాతినిధ్యం వుండాలి అనితీర్మానించారు. ఆజాద్‌హిందుసైనికులు అందర్నీ విడుదల చేయాలని అంటూ తీర్మానించారు.

కృష్ణాజిల్లా మాజీసైనికసంఘానికి కెప్టెన్ శాస్త్రిగారు అధ్యక్షులుగాను, ఎ. బి. రెడ్డిగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

తెలంగాణా బాధితులకు తోడ్పాటు

రాజమండ్రి, జనవరి 10

ఈ నెల 8 వ తేదీ రాత్రి పేట కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన తుర్మలావలో మీటింగు జరిగింది. శ్రీ తుంపాల ఆచార్యులుగారు అధ్యక్షత వహించారు. కామ్రేడ్ ప్రియంవద నైజాం ప్రభుత్వ నిరంకుశ చర్యలను వివరిస్తూ సోదర ఆంధ్రుల పోరాటానికి ఈ జిల్లా ప్రజలు సర్వ సహకారం చేయాలని వుపన్యసించారు.

నైజాంలోని ప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటాన్ని వివరిస్తూ ఎ. మాణిక్యాలరావుగారిట్లాడారు. పిదప "తెలంగాణా ఆంధ్రులకు సహాయం చేయమని విజ్ఞప్తిచేయగా

సత్తెనపల్లి తాలూకా ఆహార కొరత

సత్తెనపల్లి, జనవరి 11

సత్తెనపల్లి తాలూకాలో గడచిన రెండు వారాలనుండి రేషన్ డిపోలకు సరిగా బియ్యం సప్లయి కావడం లేదు. మిశ్రమ ఆహారము తినువారు చాలా యిబ్బంది పడుతున్నారు. కొత్త పంట వచ్చినప్పటికి సప్లయిలు సరిగాలేవు. సంక్రాంతి పండుగకూడా వస్తూవుంది. అందరూ ధాన్యంకొరకు ఎదురుచూస్తున్నారు. పై అధికార్లు వెంటనే ధాన్యం దిగుమతి చేయాలి. లేకపోతే పరిస్థితులు విషమించుతాయి. పరమాత్ముని వెంకట్రామయ్యగారు వ్రాస్తున్నారు.

చినపాంద్రాక ఆహారకమిటీ అక్రమాలు

బందరు, జనవరి 10

క్రిష్టమస్ పండుగకు చినపాండ్రాక గ్రామానికి క్రైస్తవులకు ప్రత్యేకకోటాగుడ్డ వచ్చింది. కాంగ్రెసిడెంటు ఆబట్టను క్రైస్తవుల కివ్వనిరాకరించాడు. ఈఅన్యాయాన్ని గురించి పైఅధికార్లకు తహస్సీల్దారుకు క్రైస్తవులు చెప్పుకున్నారు. కానీలాభం లేకపోయింది. పంచదార సంబంధంవిషయంలోకూడ క్రైస్తవులకు చాలాఅన్యాయం జరుగుతోంది. పైఅధికార్లు విచారించి యిట్టిఅన్యాయాలు జరుగకుండా చూడాలని వి. యస్. దాసుగారు వ్రాస్తున్నారు.

బట్టల కరువు

విజయనగరం, జనవరి 10

మహమ్మదీయులకు, క్రైస్తవులకు వారి పండుగలకు ప్రత్యేక కోటా యిచ్చారు. కాని సంక్రాంతికి ప్రత్యేక కోటా లేకపోయినా మామూలు కోటాకూడా యింతవరకురాలేదు. యిందుకు కారణం అధికార్లు కార్డులుపంచక అశ్రద్ధ చేయడంవల్లనేనని తెలుస్తూంది. కాబట్టి పై అధికార్లు యీ విషయమై విచారించి సంక్రాంతికి కోటా బట్ట అందేటట్లు చూడాలని జె. ఏ. రామనారాయణగారు వ్రాస్తున్నారు.

జయంతిలో చెరువుగర్భం ఆక్రమణ జమీందారుని దురాశ

నందిగామ, జనవరి 12

జయంతిలో చెర్వును జమీందారు జబర్దస్తీగా దున్నించుటకు ప్రయత్నిస్తే జయంతి ప్రజలంతా యీ ఆక్రమాన్ని 20 రోజులనుండి ఎదుర్కొంటూ వచ్చారు. ప్రారంభంలో జమీందారు రేగుకు రైతులపై టెంపరరీ ఇంజక్షన్ వుత్తరువు జారీ చేయించాడు. తిరిగి యీ రోజున రేగురు జయంతి గ్రామస్థులపైన, రేగురు వీరులపాటి రైతుసంఘ వర్కర్లపైన అలాంటి వుత్తరువులే జారీ చేయబడ్డాయి.

చెరువుకట్టలు తెంపితే

1500 ఎకరాల పంట నష్టం

జొన్నలగడ్డ, జనవరి 14

కొండ్రు చెలమారెడ్డి, జొన్నలగడ్డ గ్రామ రైతుసంఘ అధ్యక్షులు యిలా వ్రాయుచున్నారు.

గుంటూరుతాలూకాలోనిపెదగొర్ల గోరంట్ల మధ్యనున్న నల్లచెరువు జొన్నలగడ్డ గ్రామానికి సంబంధించిన మాగాని చెరువు కట్టల మరమ్మత్తుకు గవర్నమెంటుఅంగీకరించింది. 100 ఎకరాల విస్తీర్ణముగల నిండు చెరువులను రెంటిని కట్టలు తెంపి నీరు పూర్తిగానే కాళీచేసి కట్టలు దాగుచేయవలెనను వుద్దేశ్యముతో అధికారులు అప్పుడే టామ్‌టామ్‌కూడ ఎత్తవేసినారు. నేడో రేపో కట్టలు తెంపితే ప్రవాహము పొలముమీదపడి జొన్నలగడ్డ, పంతేరు, కంద్రిక, తాడికొండ, నిడుకొండ, నిడమర్రు గ్రామాలకు చెందిన పొగాకు, కొత్తిమేర, పైరుజొన్న, మొక్కజొన్న, జనుము మొదలయిన పైరుగల సుమారు 1500 యకరములు నాశనము అవుతాయని పై గ్రామాల రైతులంతా ఆందోళన చెందుచున్నారు.

కట్టలు బాగుచేయుటకు కావలసినంత కాలము వున్నది. అసలే యీ సంవత్సరం వర్షాలు అధికమై తొలిపంట యావత్తు దెబ్బతిన్నది. పైరు పంటలన్నా ఫలించుతాయి అని గంపెడంత ఆశపెట్టుకొన్న రైతులకు మూలిగే నక్కమీద తాటికాయలాగా కట్టలు తెంపి ప్రవాహమును బయటకువదలి పైరుపంట దెబ్బతీసేవని ప్రభుత్వము తలపెట్టినది. కాబట్టి ప్రభుత్వముపై నష్టముమీ వెంటనేగుర్తించి మరమ్మత్తుల కార్యక్రమము తాత్కాలికముగా కట్టిపెట్టి మార్చి నెలలో ప్రారంభించవలెనని కోరుతున్నాను.

అభ్యుదయ రచయితలపై 144

పోలీసు ఆఫీసరు మూర్ఖత్వం

ఏలూరు, జనవరి 12

ఏలూరుపట్టణ అభ్యుదయ రచయితల వార్షికోత్సవం 12వ తేదీన జరుపుటకు నిశ్చయించబడింది. సభకు శ్రీ జమ్ములమడక మాధవరాయశర్మ, శ్రీ నాగభైరవ శివరామక్రిష్ణయ్యగార్లు ఆహ్వానించబడిరి. శ్రీ జంపన చంద్రశేఖరరావు యం.ఏ.బి.ఇ.డి., డాక్టరు రాంబాబు, శ్రీ ఎ. సర్వేశ్వరరావు మొదలగు స్థానిక రచయితలు ఆహ్వానసంఘంగా ఏర్పడ్డారు. విరివిగా ప్రజలు విరాళాలు ఇచ్చిరి. వార్షికోత్సవం రెండురోజులుందనగానే స్థానిక పోలీసులు, సబిన్‌స్పెక్టరు ఇందులో కమ్యూనిస్టు సభ్యులున్నారు గాపున వార్షికోత్సవం జరుపరాదని అభ్యంతరాలు పెట్ట మొదలుపెట్టారు. ఇది కమ్యూనిస్టుల సభగాదని మద్రాసు మహాసభకు ముందుగ జరుగు స్థానిక సంఘ వార్షికోత్సవమని సాహిత్య ప్రయోజనమే దీనిఉద్దేశ్యమని ఆహ్వానసంఘసభ్యులు చెప్పారు. కాని 12వ తేదీ ఉదయం సర్కిల్ ఇన్‌స్పెక్టరు జిల్లా మేజిస్ట్రేటుకు అనుమతిలేనిదే సభ జరుగకూడదని అభ్యంతరంపెట్టారు. ఈ వేళ మేజిస్ట్రేట్ పట్టణంలోలేదు. పోలీసువారి మూర్ఖత్వంవల్ల వార్షికోత్సవం ఆగిపోవలసివచ్చింది.

వేటపాలెంలో 144 సెక్షన్ పొడిగింపు

వేటపాలెం, జనవరి 11

వేటపాలెంలో క్రాంతిబీడీ కార్మికులసభపై 5వ తేదీన పోలీసులు పెట్టించిన 144 సెక్షన్ 10 వ తేదీవరకు పొడిగించుకొంటూవచ్చారు. జనవరి 31 వ తేదీవరకు పొడిగిస్తూ మరల యీరోజున ప్రకటించారు.

మునగాల పరగణా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

రామాపురంలో జనవరి 28, 29, 30 తేదీలలో

జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఉపన్యసిస్తారు. అల్లూరి సీతారామరాజు బుర్రకథ,

మెట్టప్రాంతాల్లో ప్రజలకు ఒక్కపూట తిండి

గుంటూరు పుగాకు రైతుల ఇక్కట్లు

కొల్లా వెంకయ్యగారు ఇట్లు ప్రకటిస్తున్నారు:

గుంటూరుజిల్లా పొగాకు సక్రమ కనీసధరల విచారణ కమిటీ జిల్లాలో 5 మెట్టతాలూకాల్లో 150 గ్రామాల ప్రజలను, ప్రతినిధులను విచారించి పర్యటన పూర్తిచేసింది. "కనీస ధరల నిర్ణయం జరగకపోతే యిక బ్రతుకుతెరువు లేదు" అని కమిటీచే విచారించబడ్డ 15,000 ప్రజలు ఏకైక అభిప్రాయం వెలిబుచ్చారు.

"విచారణలో అనేకమంది రైతులనుండి వాఙ్మూలాలు, సలహాలు తీసుకోబడ్డాయి. విచారణమూలంగా తేలిందేమంటే పొగాకు రైతులస్థితి అనుకున్నదానికంటె యెంతో అధ్వాన్నంగావున్నది. ఈ సంవత్సరం అధిక వర్షాలు, వరదలు. ముంపులవల్ల నారు పూర్తిగా దెబ్బతింది. 2 సార్లు, కొన్నిప్రాంతాలలో 4 సార్లుగూడా నారు వేయవలసి వచ్చినందువల్ల రైతులకు ఇబ్బందిగా ఖర్చు అయ్యాయి. తదుపరి గడచి నాటు చాలా ఆలస్యంగా వేయబడింది. ఇదివరకు ఒక యకరానికి సరిపోయేనారు రు 20/- వుండేది నేడు రు 60 లవరకు ధరవున్నది.

ఈ పరిస్థితులు పొగాకుపండించే రైతుపై గట్టిదెబ్బకొట్టాయి. ఇంక ఉత్పత్తిచూద్దామా, ఎకరానికి పుట్టించేది మించదు. ఇన్ని అవస్థలుపడి సరకు అమ్మకంలో ఐ.ఎల్.టి.డి. గుమాస్తాలకు, ఎగ్రిమెంటు ఇన్‌స్పెక్టర్లకూ మామూళ్ళు చెల్లించుకోవాలి. దీనితో రైతు నడుం విరిగిపోతూంది. వీటికి తోడుగా బొగ్గూ, బ్యారన్‌రేకులూ దొరక్కపోవడం మరింత భారమైంది.

శ్రీ రాజాజీ వుణ్యమా అని జనపనారపై కంట్రోలును ఎత్తివేసింది కేంద్రప్రభుత్వం. దానితో రు 12/- ల నుండి పురికొస ధర రు 30/- ల వరకు పెరిగింది. ఇందుమూలంగా మరొక రు 50/- లు రైతు అదనంగా ఖర్చు పడుతున్నాడు. ఈ పరిస్థితిని గమనించే జిల్లా రైతుసంఘం చాలాకాలంనుండి యీ క్రింది వాటిపై ఆందోళన చేస్తోంది. కాని ప్రభుత్వం యింతవరకు ఏమీ కల్గించుకొనలేదు.

1. బొగ్గు ప్రస్తుతం మాదిరిగా ఏజంట్ల ద్వారాగాక డైరెక్టుగా బానర్లకే సప్లయి చేయాలి.

2. జనపనారపై కంట్రోలు విధించి విరివిగా సప్లయి అయ్యేలా చూడాలి.

3. రేకులు మొదలయిన బారన్ సామానులు సప్లయి చేయించేందుకు ఏర్పాట్లు వెంటనే చేయాలి.

4. అన్నిటికంటె ముఖ్యంగా పొగాకుకు సక్రమ కనీసధరలు నిర్ణయించాలి.

5. లంచగొండితనం నిర్మూలించాలి.

పై విషయాలన్ని ఆలోచించి ప్రభుత్వం వెంటనే కదిలి పొగాకు పండించే రైతుకు రక్షణయివ్వకపోతే పరిస్థితి మరింత విషమిస్తుంది. రైతుజీవితమే భగ్నం అవుతుంది.

ఇక చిన్నవ్యాపారుల విషయం కూడా శోచనీయంగా వుంది. ఐ. యల్. టి. డి. లాంటి పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు విదేశీ వ్యాపారం అంతా గుత్తకుతీసుకున్నాయి. అందువలన చిల్లర వర్తకులు విదేశాలలో ఆర్డర్లు బుకుపుకొనేందుకు అవకాశంలేకుండాపోయింది. గుత్త వ్యాపారసంస్థలు ధరలు తగ్గించటం, హెచ్చించడంతో చిన్న వ్యాపారులస్థితి అయోమయమైపోయింది. అందువలన ప్రభుత్వం వీరికి గూడా రక్షణయివ్వాలి."

"ఆహారపరిస్థితి మెట్టప్రాంతాలలోఇప్పటికిప్పుడే చాలా భయంకరంగా వుంది. ఒంటిపూట భోజనం, రోజులతరబడి పస్తులుండడం పరిపాటి అయిపోయింది. జొన్న వగైరా ఆహారపంటలు అక్కరకువచ్చే అవకాశాలు కన్పడ్డంలేదు. 4 వంతు పంటకూడ ఎక్కువలేదు. వర్షాలు పడవలవలన, ముంపులవలన పూర్తిగా దెబ్బతిన్నాయి.

సత్తెనపల్లి తాలూకా లంకెలకూరపాడు, మేడికొండూరులలోనూ, ఒంగోలుతాలూకా త్రోవగుంట, నిడమానూరులలోను తిండికరువు యిప్పుడేప్రారంభమైంది. నిడమానూరు వగయిరాలలో రూపాయికి 3½ సోలలు జొన్నలు. 2½ సోలలు బియ్యం అమ్ముతున్నారు. పల్లెలలో పరిస్థితిమరీవిషమంగావుంది. 100 కి 90 మంది ఒకపూట గంజినీళ్ళతోనే కాలం గడుపుచున్నారు. కొన్నికుటుంబాలు యింతమాత్రంకూడానోచుకోలేదు. 4 రోజులనుండి తిండిలేకవస్తున్న 4 కుటుంబాల వారినినేను కళ్లారచూచాము. రేషన్‌డిపోలు నామమాత్రంగానేవున్నాయి. అందులోబియ్యం మాత్రంలేవు. ఎక్కడ చూచినాతిండికొరకుహాహాకారాలే. యిప్పుడే యింతభయానకంగావుంటే ముందుముందు యీపరిస్థితిఎన్నోదుష్ఫలితాలకు దారితీస్తుంది. ప్రభుత్వం వెంటనేమేల్కొని తగుచర్యతీసుకొని పేదప్రజాసామాన్యాన్ని రక్షించాలి. ఇదివరకు మనజిల్లానుండి ఏటా 30 వేల టన్నులుఎగుమతిఅవుతోంది. ఇప్పుడు ఆఎగుమతులు ఆపాలి. అవసరమైతే ధాన్యందిగుమతిచేయించి రేషన్‌డిపోలలో వుండేటట్లయినా చూడాలి"

అనకాపల్లి తాలూకాలో 48 సెక్యూరిటీ కేసులు

వైజాగ్, జనవరి 14

అనకాపల్లి తాలూకా అంతటా కమ్యూనిస్టు సభలు, రైతు సభలు జరపరాదంటూ 144వ సెక్షన్ జారీ చేయబడినట్లు ఇది వరకే "ప్రజాశక్తి"లో ప్రకటించబడింది.

రైతులు, రైతు నాయకులు కలిసి మొత్తం 48మందిమీద 6నెలలవరకూ తమ "మంచి ప్రవర్తన" ఋజువు చేసుకోవాలె నంటూ 110 క్రి. ప్రో. కోడ్ క్రింద ఇప్పుడు సెక్యూరిటీ కేసులు పెట్టారు. ఈ జిల్లానుండి నెల రోజుల క్రిందటనే బదిలీ అయిపోయి అప్పటినుండి "ప్రజాశక్తి" సంపాదకవర్గంలో పనిచేయుచున్న కామ్రేడ్ జొన్నలగడ్డ రామలింగయ్యగారిని కూడ ప్రభుత్వం యీ కేసుల్లో యిరికించింది.

విజ్ఞప్తి

మాకు రానేవుత్తరాలు రహస్య పోలీసు శాఖచే ఆపబడి, మాకు ఆలస్యంగా చేరుచున్నాయి. అందువల్లే మీకు రానేవుత్తరాలు పంపే పాకెట్లు మీకు ఆలస్యంగాచేరుతాయి.

స్టూడెంట్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులు

తిరువాన్కూరులో రవీంద్రవర్మ అరెస్టు

తిరువేంద్రం, జనవరి 14

అఖిల తిరువాన్కూర్ విద్యార్థి సమావేశాన్ని నిషేధించినందుకు అసమ్మతి తెలుపుతూ స్టూడెంట్ కాంగ్రెస్‌నాయకులు నిన్నటి రోజున తిరువేంద్రంలో బహిరంగసభ జరిపారు.

ఆ సందర్భంలో అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులు రవీంద్రవర్మ, తిరువాన్కూరు విద్యార్థి కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు, వుపాధ్యక్షుడు అయిన ఘోష్, బాలకృష్ణన్ గార్లను, వాయర్ అనే మరొకరిని అరెస్టు

ఫ్రాన్సుకు రవాణాలు ఆపుచేయండి

వీట్-నామ్‌కు సానుభూతిగా భారత కార్మికనాయకుని పిలుపు

కలకత్తా, జనవరి 14

ఫ్రాన్సునుండి సరుకులు ఇండియా, సిలోన్‌లకువచ్చినప్పుడువాటిని దింపడంగాని, ఈ రెండు దేశాలనుండి ఫ్రాన్సుకు పంపదలచినసరుకులను ఓడలకు ఎక్కించడంగాని చేయకూడదు అని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మృణాలకాంతిబోసు కొలంబో, కలకత్తా, బొంబాయి, [illegible]చ్చేరిలోని ఆసుబంధ శాఖల సన్నిటనీ [illegible]చారు.

"ఫ్రాన్సు, అమెరికా, సింగపూరుల్లోని కార్మిక సంస్థలను కూడా ఇలాంటి చర్యే తీసుకోవలసిందిగా కోర నిశ్చయించాను. భారత కార్మికులూ, సింగపూర్ అమెరికా దేశాల్లోని కార్మికులూ ఈ బహిష్కారోద్యమాన్ని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాను. స్వాతంత్ర్యం సంపాదించుకున్న ఇండోచైనా సోదరులను తిరిగిదానిసత్వంలో పడవేయాలని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు సాగిస్తున్న ఆటలను సాగనివ్వకూడదు" అని మృణాలకాంతిబోసు ప్రకటించారు.

ఇండోచైనాకు వైద్యదళం శరత్‌బోసు ఏర్పాట్లు

ఇండోచైనాకు వైద్యసహాయక దళాన్ని పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నానని శరత్ చంద్రబోసు ఢిల్లీలోని వీట్-నామ్ ప్రతినిధికి [illegible] పంపాడు.

వీట్-నామ్ ప్రజాపోరాటంలో సాయం చేయడానికి వలంటీర్ దళాన్ని తయారు చేస్తున్నా మన్నాడు. బర్మా - ఇండియా సంయుక్త వలంటీరుదళాన్ని పంపడం గురించి ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.

భారత ప్రభుత్వం ఫ్రాన్సుపై ఒత్తిడితేవాలి

వీట్-నామ్ స్వాతంత్ర్యాన్ని గుర్తించవలసిందిగా భారతప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వముపై ఒత్తిడితేవాలని కోరుతూ అఖిల భారత విద్యార్థికాంగ్రెసు అధ్యక్షుడు రవీంద్ర వర్మగారు ఒక విజ్ఞప్తి ప్రకటించాడు.

హోచిమిన్‌తో తిరిగి సంప్రతింపులు జరపాలి

ఫ్రెంచి కమ్యూనిస్టు సూచన

పారిస్, జనవరి 14

ఈవేళ ఫ్రెంచి శాసనసభకు శాశ్వత అధ్యక్షుని ఎన్నుకోవడానికి శాసనసభా సమావేశం జరిగింది. ప్రతినిధుల్లో అందరికన్నా వృద్ధుడయిన కమ్యూనిస్టు మార్సెల్ కాచిన్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఫ్రెంచి ప్రభుత్వం ఇండో-చైనా నాయకుడైన హో-చిమిన్‌తో వెంటనే రాయబారాలు ప్రారంభించాలని కాచిన్ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు.

శాసనసభలోని డిగాల్ అనుచరులు మొదలయిన సామ్రాజ్యవాదులు ఈ మాటలను సహించలేకసభలోనుంచిలేచి వెళ్ళిపోయారు. రాడికల్ సోషలిస్టులు కొంతమందికూడా వీరిని అనుసరించారు.

జర్మనీ పరిస్థితులు ఆందోళనకరం

కాచిన్ తన ఉపన్యాసాన్ని ఇలా సాగించారు:

"యుద్ధం ముగిసి 18 మాసాలయినా జర్మన్ పరిశ్రమలు మహ్మాలుపెద్దవి ఇంకా చెక్కుచెదరకుండా వున్నాయి. జర్మన్ల మనోవైఖరి ఇంకా మారలేదు. అంతేకాదు. జర్మనీలో కొన్నిప్రాంతాల్లో నాజీసర్కారే యింకా అధికారంలో వున్నాయి. ఫ్రెంచి ఆక్రమిత మండలంలో ఓబ్లైసెన్‌లాంటి ఫాసిస్టులూపి పెట్టింది. పైగా మూడేళ్ళలో జర్మనీ శిథిలమయిన తన పరిశ్రమలను పూర్తిగా పునర్నిర్మించుకోడానికి అప్పు ఇవ్వడంగురించి బ్రిటన్, అమెరికాలు ఆలోచిస్తున్నాయి" అనిచెప్పి, ఈ పరిస్థితులు ఫ్రెంచివారికి కలవరపెడుతున్నాయన్నాడు.

ఫ్రెంచి శాసనసభల అధ్యక్షుని ఎన్నిక

పారిస్, జనవరి 14

ఫ్రెంచి శాసనసభ, కౌన్సిల్ (పై శాసనసభ)ల శాశ్వత అధ్యక్షుల ఎన్నికలు ఈ వేళ జరిగాయి. సోషలిస్టు విన్‌సెంటు ఆరియోల్ 294 వోట్లతో శాసనసభఅధ్యక్షుడుగాఎన్నుకోబడ్డాడు. కమ్యూనిస్టులు ఇతనిని బలపరిచారు. కాథలిక్‌పార్టీ అభ్యర్థికి 1[illegible], రాడికల్ అభ్యర్థికి 75 వోట్లు వచ్చాయి.

కౌన్సిల్ అధ్యక్ష పోటీలో కాథలిక్కు, కమ్యూనిస్టు అభ్యర్థులిద్దరికీ చెరి 129 వోట్లు వచ్చాయి. ఇలాంటి పరిస్థితిలో ఇద్దరిలో ఎవరికి ఎక్కువవయసుఉంటే వారు ఎన్నుకోబడాలని ఫ్రెంచి రాజ్యాంగంలో వుంది. కాథలిక్కు అభ్యర్థి అగస్టు కాంపెటియర్ డిరైబ్, కమ్యూనిస్టు అభ్యర్థి జార్జి మారానె కన్నా ఆరేళ్ళు పెద్ద. అందువల్ల కాథలిక్కు అభ్యర్థి అధ్యక్షుడుగా ప్రకటింపబడ్డాడు.

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకిస్తూ ఉపన్యాసాలీయవలసిన అవసరం యిక లేకపోయింది

సంపూర్ణానంద్ (కార్మికశాఖ మంత్రి) లేచి చర్చకు జవాబుగా ఉపన్యాసం ప్రారంభించాడు. రాజారాంశాస్త్రి తన ప్రతిపాదనను ఉపసంహరించుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నాడు. మొట్టమొదటిసారిగా యు. పి. శాసనసభ్యులందరు ప్రదర్శించిన ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికితడు పూనుకున్నాడు. అతడు యిలా ఉపన్యసించాడు:

"కార్మికులశ్రేయస్సుకై ప్రభుత్వంఎన్నో పనులు చేయదలచుకుంది. అయితే కార్మిక నాయకులు తగినంతగా మాకు సహాయం చేయడంలేదు. కార్మికులలో క్రమశిక్షణ బొత్తిగాలేదు. చట్టానికి వ్యతిరేకంగా వారు హైతాయింపు సమ్మెలు చేస్తున్నారు. ప్రతిపనీ కార్మికులు ఆలస్యంగా చేయడంవల్ల ఉత్పత్తి దెబ్బ తింటూంది. రాజారాంశాస్త్రి తన సలహా ప్రకారం చేయకపోతే కార్మికులలో కాంగ్రెసుకు పలుకుబడి నశిస్తుందన్నాడు. కాని, రాజారాంశాస్త్రికిగాని, కాంగ్రెసుకుగాని కార్మికులలో అసలు పలుకుబడి ఏదీ? దేశమంతటా సమ్మెలు తీసుకొచ్చి, కల్లోలాలు రెచ్చగొట్టడానికి ఒక రాజకీయపార్టీ పనిచేస్తూంది (కమ్యూనిస్టుపార్టీ) ఆ పార్టీ ప్రచురించే కరపత్రాలు, పుస్తకాలు నేను జాగ్రత్తగా చదువుతున్నాను కాని, విచారించవలసిన విషయమేమంటే, వాటికి జవాబుయిస్తూ ఒక్క కరపత్రం కూడా ఎవరూ ప్రచురించలేదు. సమ్మెలను వ్యతిరేకించే ఇతర పార్టీలు ఈ విషయంలో ఏమాత్రమూ శ్రద్ధచూపడంలేదు.

"కార్మికులపై తుపాకులు కాల్చినందుకు అందరూ ఖండిస్తున్నారు. కాని, కార్మికులు పట్టపగ్గాలులేకుండా హింసాకాండకు తయారవుతోంటే, ఒక్కడూ మాట్లాడరు".

తరువాత ప్రభుత్వం నియమించిన ఆడిషనల్ డిస్ట్రిక్టుమేజిస్ట్రేటు కాల్పుల సమయంలో అక్కడ ఉన్నాడని, అందువల్ల నిష్పక్షపాతంగావిచారణజరుపుతాడనీసంపూర్ణానంద్ చెప్పాడు. ఇప్పుడు మరొక విచారణ కమిటీని నియమిస్తే, అతడు చేసే విచారణకు హానికలుగుతుందన్నాడు. జైలులో ఉన్న నాయకుల విడుదలవిషయం మాట్లాడుతూ, అవసరమనుకున్న ప్రతిచర్య ప్రభుత్వం తీసుకుంటుందన్నాడు.

సంపూర్ణానంద్ ఉపన్యాసం విన్నతర్వాత, రాజారాంశాస్త్రి. వోటింగు అవసరంలేదని

యమతీన్ జిల్లాలో ప్రజాప్రభుత్వం

బర్మాలో తీవ్రపరిస్థితులు

రంగూన్, జనవరి 14

బర్మా మధ్యనున్న యమతీన్ జిల్లాలో రైతాంగం సామ్రాజ్యవాద పోలీసులనూ, ప్రభుత్వవిధానాన్నీ నిర్మూలించి, స్వపరిపాలన స్థాపించుకొన్నారు. కోర్టులు, పన్నుల వసూళ్ళు, పరిపాలన అంతా వారిచేతుల్లోనే ఉంది ఈప్రభుత్వానికి నాయకత్వ కమ్యూనిస్టులది.

త్వరలో స్వాతంత్ర్యంకోసం పోరాటం ప్రారంభించగలమని గుండెలు విరుచుకుంటూన్న అంటీ ఫాసిస్టులీగూ, వారి వలంటీరు దళాలూ, ప్రస్తుతం స్వాతంత్ర్యం పొందిన ఈ ప్రజలను అణచ యత్నిస్తున్నారు.

బర్మా గవర్నరు సలహాసంఘ సభ్యులలో ఒకడైన యు-బా-పే-అనే ఆయన చట్టప్రకారం ఏర్పడ్డ ప్రభుత్వాన్ని ధిక్కరిస్తున్న ఈ 'తిరుగుబాటుదారుల్ని' అణచివేయడానికి అదనపు సేనలు [illegible] పుతానని చెప్పుతున్నాడు.

కార్మికులపై కాల్పులు

కార్మిక నాయకుల అరెస్టులు

రంగూన్, జనవరి 13

కమ్యూనిస్టుపార్టీవారు 5-6 వందలమంది నిరుద్యోగ కార్మికులను సెక్రెటేరియటు వద్దకు తీసుకువెళ్ళారు. వారి సమస్యలను మంత్రిమండలిముందు పెట్టాలని వారి అభిప్రాయం. కాని ప్రభుత్వం దీనిని సహించలేకపోయింది. లాఠీఛార్జి చేయించారు. కాని, ప్రజలు కదలలేదు. వెంటనే కాల్పులు సాగాయి. 30 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. వారిలో నలుగురుస్త్రీలు. ఒక స్త్రీ చనిపోయినట్లు తెలుస్తూంది. పోలీసులు 22 మందిని అరెస్టు చేశారు. అరెస్టు చేయబడినవారంతా వెంటనే నిరశనవ్రతం ప్రారంభించారు.

బ్రిటిష్ మంత్రులతో బర్మా నాయకులు

లండన్, జనవరి 13

ఈ వేళ బ్రిటిష్ మంత్రులకూ, బర్మా నాయకులకూ మధ్య మొదటి సమావేశం ప్రధాని అట్లీ అధ్యక్షత క్రింద జరిగింది. బర్మా నాయకుల్ని అట్లీ ఆహ్వానిస్తూ యిలా ఉపన్యసించాడు:

"చర్చలు ప్రారంభమయేముందు నేను పార్లమెంటులో డిసెంబరు 20 ని యిచ్చిన హామీని పునరుద్ఘాటిస్తున్నాను. బర్మా భవిష్యత్తును బర్మా ప్రజలే నిర్ణయించుకోవచ్చు. ఇష్టంలేనివారిని మేం బలవంతంగా బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉంచదలచుకోలేదు. ఎంత త్వరలో సాధ్యమైతే అంతత్వరలో, బర్మాకు స్వపరిపాలన రావాలని మా ఉద్దేశం. అంతిమ నిర్ణయం ఎలా ఉన్నా, బ్రిటన్-బర్మా దేశాలమధ్య స్నేహసంబంధాలు బలపడాలని మా కోరిక. అందువల్ల ప్రధాన సూత్రాలలో మీకూ, మాకూ భేదంలేదు"

జనరల్ అంగ్‌సాన్ జవాబు చెబుతూ యిలా అన్నాడు:

"బర్మా చరిత్రలో బ్రిటిష్ పాలకులు అనేకసార్లు వాగ్దానాలుచేయడం, వాటినిభంగపర్చడం జరిగింది అలాంటి స్థితి యికయెన్నడూ జరగకూడదని మా అభిప్రాయం. జాతీయ రాజకీయాలలోగాని, అంతర్జాతీయ రాజకీయాలలోగాని, వంకర టింకర పద్ధతులంటే నాకు అసహ్యం.

"మేం ఇక్కడికి [illegible] కపటంలేని మనసులతో వచ్చాం. ఎప్పుడైతే స్వాతంత్ర్యంలభిస్తుందో, అప్పుడు బ్రిటన్‌తో శాశ్వతమైన స్నేహ సంబంధాలు పెట్టుకుంటాము.

"బర్మా వ్యవహారాలలో బయటి జోక్యం లేకపోతే, బర్మాలో నివసించే వివిధజాతుల మధ్య సామరస్యం తప్పక సాధ్యమవుతుందనీ, ఐక్యబర్మా ఏర్పడుతుందనీ, నేను చెప్పగలను.

"నాఅంచనా ప్రకారం ఒక సంవత్సరములో బర్మాకు స్వాతంత్ర్యం లభిస్తుంది.

తరవాత, థకిన్-బా-సీన్ ఉపన్యసిస్తూ బర్మాలో ఊహోజనిత అల్లకల్లోలాలు విపరీతంగా జరుగుతూండడంవల్ల, ఎన్నికలు ప్రజాతంత్ర పద్ధతిలో జరగవని తెలియజేశాడు. ఈ "అల్లరులు" బ్రిటిష్‌పాలసీ

ఇటలీ సోషలిస్టుపార్టీలో కమ్యూనిస్టులతో ఐక్యతకోరినవారి విజయం

ఐక్యతా వ్యతిరేకులు చీలిపోయారు

రోమ్, జనవరి 14

ఇటలీ సోషలిస్టు పార్టీలోని అభివృద్ధి నిరోధక ముఠా పోయిన శనివారం పార్టీనుండి చీలిపోయింది. ఈ ముఠా నాయకుడు సారగాట్ పోటీ సోషలిస్టుపార్టీని పెట్టాడు. ఇతను ఇటలీరాజ్యాంగ పరిషత్తు అధ్యక్ష పదవికికూడా రాజీనామా ఇచ్చేశాడు.

లోగడ నెన్నీ నాయకత్వంక్రింద ఇటలీ సోషలిస్టుపార్టీ. కమ్యూనిస్టుపార్టీతో ఐక్యమత్యపు ఒడంబడికకుదుర్చుకుంది దీనిప్రకారం ఇటలీప్రభుత్వ నిర్వహణ విషయంలో రెండుపార్టీలూ ఐక్యవిధానాన్ని అవలంబించడానికి అంగీకరించాయి మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికల్లోకూడా అనేకప్రదేశాల్లో రెండు పార్టీలూ కలిసి ఒకే అభ్యర్థుల పట్టికను తయారుచేశాయి. ఈ అభ్యర్థులకే అఖండ విజయం చేకూరింది.

కమ్యూనిస్టులతో ఐక్యత సారగాట్ ముఠాకు నచ్చలేదు. మొదటినుండీ యీ ఐక్యతను ఖండిస్తూ వచ్చింది కాని ఐక్యతా ఫలితాన్ని కళ్ళారా చూచిన సోషలిస్టుపార్టీ ప్రధాన భాగం ఈ ఆక్షేపణలను లెక్కచేయలేదు. ఇక పార్టీలో తమ విచ్ఛిన్నకపంథా కొనసాగకపోయేసరికి అల్ప సంఖ్యాకమైన ఈ ముఠా చీలిపోయింది.

గ్రీకు ప్రభుత్వంపై అసంతృప్తి

మితవాదుల సహకార నిరాకరణ

ఏథెన్సు, జనవరి 14

గ్రీసులో ఇప్పటి సల్దారిస్ ఫాసిస్టు ప్రభుత్వం అంతరించింది. కొత్త ప్రభుత్వం ఏర్పడాలనే ఆందోళన మితవాదవర్గాల్లోకూడ బయలుదేరింది. శాసనసభలో ప్రతిపక్షంగా వున్న సోఫౌలిస్ మొదలయిన కొంతమంది మితవాద నాయకులను తన ప్రభుత్వంలో చేర్చుకొని, ప్రజల కన్నులు తుడవాలని సల్దారిస్ ప్రయత్నించాడు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో సల్దారిస్ ప్రభుత్వంలో కలిసి వుండడం ప్రమాదకరమని మితవాదనాయకులు గుర్తించి, అతని సూచనలను నిరాకరించారు. దీనితో తన ప్రభుత్వాన్ని పునర్నిర్మించే ప్రయత్నాలన్నీ విఫలమయాయని సల్దారిస్ ఒప్పుకొన్నాడు.

అంతేకాకుండ శాసనసభలో తనకు ముఖ్యమైన అండగా ఉంటూవచ్చిన "నేషనల్ లిబరల్‌పార్టీ" వారుకూడా తమ వైఖరిని పునరాలోచించడానికి ఈవేళ రాత్రి సమావేశ మవుతారట.

శాసనసభ ఎల్లుండి, గురువారం సమావేశమవుతుంది. అప్పుడు రాజ్యాంగప్రతిష్టంభన ఏర్పడుతుందని గట్టిగా అనుకుంటున్నారు.

పాలస్తీనాసమావేశానికి అరబ్బుల అసమ్మతి

జరూసలం, జనవరి 13

పాలస్తీనా అరబ్బు జాతీయ సంస్థ, లండనులో 21 వ తేదీని ప్రారంభంకానున్న పాలస్తీనా రౌండుటేబుల్ సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించింది. పాలస్తీనాను రెండు రాజ్యాలుగా చీలదీయాలని అమెరికా తెస్తున్న ఒత్తిడికి బ్రిటన్ లొంగిపోయేలాగుందని తెలుసున్నదనీ, అలాంటిదానికి అరబ్బు లెన్నటికీ అంగీకరించరనీ ఈ సంస్థ ఒక ప్రకటన చేసింది.

ఇప్పటికి ఒక్క ఈజిప్టు మినహా మిగతా అరబ్బుదేశాలన్నీ సమావేశంలో పాల్గొనడానికి అంగీకారం తెలిపాయి.

రాజ్యాంగ సభను బహిష్కరించాలి

ఫార్వర్డుబ్లాక్ సభలో తీర్మానం

ఆరా (బీహార్), జనవరి 14

ఫార్వర్డుబ్లాకు మహాసభవారు నేడు ఈ దిగువ రాజకీయ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అంగీకరించారు:

"సామ్రాజ్యవాదుల వలనుండి కాంగ్రెసు బయటపడడానికి ఇంకా వేళ మించిపోలేదు. రాజ్యాంగసభను ఉపయోగించుకొని భారతదేశాన్ని స్వతంత్ర సోషలిస్టు రాజ్యాంగముగా ప్రకటించాలి. తాత్కాలిక ప్రభుత్వం సర్వాధికారాలుకలిగి, అఖిలసంస్థానాలపై కూడా అధికారం కలిగి వ్యవహరించాలి. కాని, కాంగ్రెసు నాయకులు అవిధంగా చేయలేరు. అందుచేత ఫార్వర్డుబ్లాకు సభ్యులు రాజ్యాంగ సభనుండి, రాష్ట్ర కేంద్ర శాసనసభలనుండి లేచివచ్చి శాసనసభాకార్యక్రమం ద్వారానూ, రాజీపోరణిద్వారానూ విజయం పొందగలమనే ఆశను ప్రజల హృదయాల నుండిపోగొట్టాలి. రాబోయే పోరాటానికి జాతీయశక్తులను సాధ్యమైనంత హెచ్చుగా సమకూర్చాలి. ఇటువంటి క్లిష్టసమయంలో నేతాజీ చూపిన పద్ధతులలో సర్వత్యాగం చేయడానికి, కార్మికులు కర్షకులు, మేధావంతులు స్వాతంత్రపోరాటంలోకి రావలసిందని ఫార్వర్డుబ్లాకు కోరుతూంది

"ఇందుకై ఫార్వర్డుబ్లాకు శాఖలు క్షమనిర్మాణాన్ని బలపరచుకొని, వెంటనే ప్రజలను ఆర్థిక, రాజకీయ పోరాటాలకు ముందుండి నడిపిస్తూ, రాబోయే పోరాటంలో మనమే నాయకత్వం వహించగలిగేలా ప్రయత్నించాలి.

"దేశంలో అధికారాన్ని కార్మిక కర్షకులు, ఇతర పీడిత ప్రజానీకమూ స్వాధీనం చేసుకోవాలనీ, సామ్రాజ్య విధానం, జమీందారీ పద్ధతి, పెట్టుబడిదారీ పద్ధతి నిర్మూలించబడాలనీ, ఈసమావేశంవారి అభిప్రాయం. శత్రువులతో రాజీ ఎంతమాత్రం తగదు. ఈ పోరాటంలో స్వాధీనపరచుకొన్నఅధికారం ప్రజాసామాన్యం చేతికానే ఉంటుంది. అప్పుడే వారు ఒకమనిషిని మరొకడు, ఒకవర్గాన్ని మరొకవర్గము దోచుకోనేటందుకు సాధ్యంకాని సోషలిస్టుప్రభుత్వం ఏర్పరచుకోగలుగుతారు."

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక	0—3—0

END OF ISSUE